విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.03-10-2020న

**శనివారం ఉదయం గం.**11-00 **లకు** ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అం**శములు**

1/89- విజయదశమి సందర్భముగా విజయవాడ నగరము నందలి ఇంద్రకీలాద్రిపై గల కనకదుర్గమ్మవారి గుడి నందు ప్రతి యేట "దసరాఉత్సవములు" నిర్వహించబడుచున్నవి. ప్రస్తుతము అనగా 2020 సంవత్సరము నందు ది.17-10-2020 నుండి ది.25-10-2020 వరకు దసరా ఉత్సవములు నిర్వహించుటకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానము ఇంద్రకీలాద్రి వారు నిర్ణయించియున్నారు.

రాష్ట్రము నలుమూలల నుండి భక్తులు కనకదుర్గ అమ్మవారి దర్శనము నిమిత్తము ఈ 10 రోజులు విచ్చేయుదురు. కావున "దసరా ఉత్సవములు" ముందురోజు నుండి పండుగ అయిన తదుపరి 2 రోజులు అనగా ది.16-10-2020 నుండి ది.27-10-2020 (12 రోజులు) వరకు ఇంద్రకీలాద్రి కొండచుట్టూ మరియు పుష్కర ఘాట్లు, బస్సు స్టాండ్ మరియు రైల్వే స్టేషన్ నుండి ఇంద్రకీలాద్రి కొండకు వెళ్ళు మార్గములో విజయవాడ నగరపాలక సంస్థచే శానిటేషను పనులు 24 గంటలు అనగా మూడు షిఫ్టులో పారిశుద్ధ్య కార్యక్రమములు నిర్వహించవలసియున్నది.

ప్రతి నిత్యం జరుగు పారిశుద్ధ్య పనులకు ఎటువంటి అంతరాయము కలుగకుండా 400 మంది కాంట్రాక్టు వర్కర్లకు గాను (400 x 12 రోజులు x రూ.400) = రూ.19,20,000/-లు మరియు కాంట్రాక్టర్ కమీషన్ 5% రూ.96,000/-లతో కలిపి రూ.20,16,000/-లు అగు అంచనా వ్యయముతో ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండరు పిలుచుటకు గాను స్థాయి సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(Rc.F1-116593/2020)

2/90- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్ ఇరుప్రక్కల, కనకదుర్గమ్మ వారధి ఇరుప్రక్కల మరియు బెంజ్ సర్కిల్ స్క్రూ బ్రిడ్జి నుండి రామవరప్పాడు రింగ్ రోడ్ ఇరుప్రక్కల సైడ్ మార్జిన్లలో ఉన్న చెత్త మరియు చిన్న చిన్న మట్టి కుప్పలు తొలగించుటకు 3 సెం. జటాయు వాహనములను ఉపయోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం ఈ వాహనముల యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ కాల పరిమితి పూర్తి అయినందున అధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్వహణ కోసం 6 నెలలు (180 రోజులు) వరకు వినియోగించుటకు అంచనా ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనా మొత్తము |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్ ఇరుప్రక్కల, కనకదుర్గమ్మ వారధి ఇరుప్రక్కల మరియు బెంజ్ సర్కిల్ స్క్రూ బ్రిడ్జి నుండి రామవరప్పాడు రింగ్ రోడ్ ఇరుప్రక్కల సైడ్ మార్జిన్లలో ఉన్న చెత్త మరియు చిన్న చిన్న మట్టి కుప్పలు తొలగించుటకు 3 సెం. ల జటాయు వాహనములను 6 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు<br>3 వాహనాలు x 8 గంటలు రోజుకు x 180 రోజులు (నెలకు 30 రోజులు పని దినాలు x 6 నెలలు) x రూ.708/- లు ఒక గంటకు | **30,58,560.00** |
| | **మొత్తము** | **30,58,560.00** |
| | **Or say** | **30,59,000.00** |

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల మహాత్మాగాంధీ రోడ్ ఇరుప్రక్కల, కనకదుర్గమ్మ వారధి ఇరుప్రక్కల మరియు బెంజ్ సర్కిల్ స్క్రూ బ్రిడ్జి నుండి రామవరప్పాడు రింగ్ రోడ్ ఇరుప్రక్కల సైడ్ మార్జిన్లలో ఉన్న చెత్త మరియు చిన్న చిన్న మట్టి కుప్పలను తొలగించుటకు 3 సెం. జటాయు వాహనములను 6 నెలల కాలానికి  ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.30,59,000.00 కి పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు 'e' ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘం వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.V1-116116/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా, వారికి.

**తేది.**03-10-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.03-10-2020 శనివారం ఉదయం గం.11-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

ది.03-10-2020 శనివారం ఉదయం గం.11-00 లకు జరిగిన
స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/89 | ఆమోదించడమైనది. |
| 2/90 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ,
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.